॥ ధర్మో రక్షతి రక్షితః ॥

# లహరి

( అధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

టీ మీడియా (తెలుగు డిజిటల్) అనుబంధం

www.tmedia.net.in

సత్యం | సేవ | సంస్కారం | సమాజ శ్రేయస్సే మా ధ్యేయం | /TmediaNetIn | info@tmedia.net.in

30 మే 2026 శనివారం

## ఒక్క రైలులోనే తిరుపతి, అరుణాచలం, శ్రీరంగం దర్శనం




హైదరాబాద్: నుండి శ్రీరంగం వెళ్లే ప్రయాణికులకు ఇకపై పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు స్పెషల్ ట్రైన్‌గా నడిచిన **చర్లపల్లి–తిరుచుదాపల్లి** రైలును దక్షిణ మధ్య రైల్వే రగ్యులర్ సర్వీసుగా మార్చింది. రైలు నంబర్లు 17077/17078తో ఈ సేవ అందుబాటులోకి రానుంది, తొలి ప్రయాణం జూలై 7న పారంభం కానుంది.

ప్రతి మంగళవారం చర్లపల్లి నుండి తిరుచురాపల్లి వరకు, ప్రతి బుధవారం తిరుచురాపల్లి నుండి చర్లపల్లి వరకు ఈ రైలు నడవనుంది. ఈ రైలుతో హైదరాబాద్ నుండి శ్రీరంగం వరకు ట్రైన్ మారకుండా నేరుగా ప్రయాణించే అవకాశం కలుగుతోంది.

తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు వంటి ప్రాంతాల మీదుగా వెళ్లే ఈ రైలు ద్వారా తిరుపతి, అరుణాచలం, శ్రీరంగం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు సులభంగా చేరుకోవచ్చు.

### 17077 చర్లపల్లి–తిరుచుదాపల్లి ఎక్స్‌ప్రెస్ | ప్రతి మంగళవారం

| చర్లపల్లి నుండి | → | తిరుపతి | → | తిరుచురాపల్లి |
|---|---|---|---|---|
| సా. 5:20 | | ఉ. 8:50 | | సా. 6:45 |

నల్లగొండ, మిర్యాలగూడ, నడకూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, చిత్తూరు, కాట్పాడి, వెల్లూరు కంటోన్మెంట్, తిరువణ్ణామలై, విల్లుపురం, వృద్ధాచలం, అరియలూర్, శ్రీరంగం

### 17078 తిరుచుదాపల్లి–చర్లపల్లి ఎక్స్‌ప్రెస్ | ప్రతి బుధవారం

| తిరుచురాపల్లి నుండి | → | తిరుపతి | → | చర్లపల్లి |
|---|---|---|---|---|
| రా. 9:30 | | ఉ. 7:05 | | రా. 9:30 |

శ్రీరంగం, అరియల్లూర్, వృద్ధాచలం, విల్లుపురం, తిరువణ్ణామలై, వెల్లూరు, కాట్పాడి, చిత్తూరు, రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ, నల్లగొండ

ఈ ఎక్స్‌ప్రెస్‌లో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు కలిసి మొత్తం పలు కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.

## శనివారం ఆధ్యాత్మిక ప్రత్యేకం



### శ్రీ వేంకటేశ్వర స్వామి మహిమ

కలియుగంలో భక్తుల కోరికలను తీర్చే ప్రత్యక్ష దైవంగా శ్రీ వేంకటేశ్వర స్వామిని భావిస్తారు. తిరుమల శేషాచల పర్వతంపై వెలసిన స్వామివారిని దర్శించుకోవడం వల్ల పాపాలు తొలగి, ఐశ్వర్యం, ఆరోగ్యం, మనశ్శాంతి కలుగుతాయని భక్తుల విశ్వాసం.

### శనివారం స్వామివారి పూజా విశిష్టత

శనివారం రోజున శ్రీనివాసుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే శని ప్రభావం తగ్గి, జీవితంలో ఉన్న ఆటంకాలు తొలగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

### ఈ రోజు చేయవలసినవి

- "ఓం నమో వెంకటేశాయ" మంత్రాన్ని 108 సార్లు జపించండి.
- విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.
- తులసీ దళాలతో స్వామివారికి అర్చన చేయండి.
- పేదలకు అన్నదానం లేదా దానం చేయండి.

### నేటి ఆధ్యాత్మిక సందేశం

"గోవింద నామస్మరణ కష్టాలను దూరం చేస్తుంది. భక్తితో చేసిన ప్రతి ప్రార్థనకు స్వామివారి అనుగ్రహం తప్పక లభిస్తుంది."

### శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రార్థన

శ్రీనివాస గోవిందా... శ్రీ వేంకటేశ గోవిందా....
భక్తవత్సల గోవిందా... భాగవతప్రియ గోవిందా...

శుభాశీస్సులు

**శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు మీ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ...**

**గోవిందా... గోవిందా... గోవిందా...**